REGD. NO. A. 40 ఒక్కప్రతి 0-2-0 9-9-55 శుక్రవారం

# జమీన్‌రైతు

సంపుటి 27 ః మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ః సంచిక 36

# నెల్లూరుజిల్లావాసులకు తీరని ఆశాభంగం!

## సోమశిల రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడలేదు

## వరదనిరోధ స్కీముక్రింద నిర్మించి, తర్వాత ఇరిగేషన్‌కు మారుస్తారట

ఈవారంలో ఆంధ్రరాష్ట్రానికి సంబంధించి ద్వితీయ ప్రణాళికవివరాల విషయంలో భారత ప్రభుత్వము, ఆంధ్రమంత్రులు — అధికారులు, అన్నిపార్టీలకుచెందిన ఆంధ్రపార్లమెంటు సభ్యులమధ్యజరిగిన చర్చలలో కొన్ని సత్ఫలితాలు, విజయాలు చేకూరినట్లు తెలుస్తున్నది.

అందులో నెల్లూరుజిల్లాకు సంబంధించి, సోమశిల ప్రాజెక్టును వరద నిరోధక స్కీముక్రింద చేర్చుటకు ప్రభుత్వాధిపతులు అంగీకరించారని తెలుస్తున్నది. దీనిపై కట్టే బ్యారేజితర్వాతఇరిగేషన్ సౌకర్యాలకు వినియోగించుకోవచ్చునట. ఇది నెల్లూరు జిల్లావాసులకు తీరని ఆశాభంగాన్ని కల్గించగలదు. కాని దీనికి సంబంధించిన హెడ్ వర్క్సు, ఇరిగేషన్‌వర్క్సు మూడవ ప్రణాళికలోగాని జరుగవనిగూడా తెలు

**ఆంధ్రభావతరంగాలు**
మా రాజకీయ పరిశీలకుడు

స్తున్నది. అంటే సోమశిల రెండవ ప్రణాళికలో చేర్చబడలేదని ఇరిగేషన్ ప్రాజెక్టుగా మూడవ ప్రణాళికలోచేరిస్తే చేర్చబడవచ్చునని అనుకోవచ్చు.

సోమశిల ప్రాజెక్టుకు తోడు, సిద్ధేశ్వరం పరిశీలన ద్వితీయ ప్రణాళిక కాలంలో జరుగుతుందట. వంశధారప్రాజెక్టు ద్వితీయ ప్రణాళికలో చేర్చబడింది. బుడమేరు పని యీ సంవత్సరమే ప్రారంభమౌతుందని, దానికి సంబంధించిన రిజర్వాయరు, కై వర్షను ద్వితీయ ప్రణాళికలో చేర్చబడుతవని తెలుస్తున్నది. తుంగభద్ర ఎగువ కాలువ, కె. సి. కెనాల్ అభివృద్ధి, రాకపోకల సౌకర్యాలకు రామచంద్రపురంనుండి మద్రాసువరకు బకింగ్‌హాం కెనాలును అభివృద్ధిపరచడం యివిగూడా ద్వితీయ ప్రణాళికలో చేర్చబడినవట.

ఆంధ్రకు సంబంధించిన అభివృద్ధిపనుల విషయంలో అన్నిపార్టీలపార్లమెంటుసభ్యులు సమైక్యంగా కృషిచేసినందుకు వారినభినందించవలసివుంది.

• • •

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కండప ప్రణాళికమొత్తంలో సగాన్ని సుమారుకోట్లను పైగా తగ్గించివేసింది ప్లానింగు కమిషన్. మన ప్లానింగుమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు ప్రకటించిన దానినిబట్టి, ద్వితీయ ప్రణాళిక క్రింద మనరాష్ట్రంలో సుమారు 120 కోట్లు వ్యయపరచబడగలదు. ఇందులో, ప్రథమ ప్రణాళికలోనే పని జరుగవలసిన నాగార్జున సాగరం మొదటిదశ నిర్మాణంగూడా చేరి వుంటుంది. ఇదిగాక ప్రథమ ప్రణాళికక్రింద అసంపూర్తిగా నిల్చిపోయిన వాటి ఖర్చు

—కొరవ అక్షరు పేజీలో



# 'జమీన్ రైతు' - మైకా ప్రత్యేక వ్యాసానుబంధం

## నెల్లూరుజిల్లాలో మైకాగనులను తెలియజేసే పటము

– సూచన –

పటంలో నంబర్లు వేసివున్న గనుల పేర్లు దిగువ ఇస్తున్నాము. నల్లటిగీత చుట్టివుండు ప్రాంతం విశేషంగా మైకా గనులుగలది.

1. పల్లిమిట్ట
2. పూండ్ల
3. కిల్లిమైకా
4. చుక్కగని
5. మునిరియా
6. కాశీవిశ్వనాథమైకా
7. బషీరు
8. పట్టాభిరామ
9. సీతారామ
10. కే. సి.
11. రాజులచెరువు
12. ఎఫ్. మైకా – వేరుపల్లె
13. ఇ.మైకా, కనకదుర్గ
14. వెంకటేశ్వర
15. మహలక్ష్మి, కోదండరామ, వీరనారాయణ
16. బాలదుర్గ సీతారామాంజనేయ, సుదర్శనరామ, జానకిరామ
17. భవానిశంకర్, రాజరాజేశ్వరి, దుగ్గుంట
18. జోగిపల్లె
19. మీనాక్షిసుందరం
20. పార్వతి
21. ముదిగోడు
22. హనుమాన్
23. కళశగని
26. మబ్బెంపాడు
25. చాముండీశ్వరి
26. తేడేరు



